క్లుప్తంగా

బస్సు నుంచి పొగలు



బస్సు నుంచి పొగలు వస్తున్న దృశ్యం

మధిర: మధిర నుంచి విజయవాడ వెళ్లే బస్సులో పొగలు రావడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. డిపో నుంచి మంగళవారం ఎక్స్‌ప్రెస్ బస్సు బయలుదేరగా, స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ప్రయాణికులను ఎక్కించుకునే సమయాన బస్సు నుంచి దట్టమైన పొగలు రాగా, సమీప ప్రాంతాలను పొగ కమ్మేసింది. సైలెన్సర్ గొట్టంలో నుంచి పొగ వస్తుండడంతో ఆందోళనకు గురైన ప్రయాణికులు కిందకు దిగారు. అయితే, కాలం చెల్లిన బస్సుల కారణంగా ఇలా జరుగుతోందని, ఫలితంగా పర్యావరణానికి కూడా ముప్పు పొంచి ఉన్నందున అధికారులు స్పందించాలని స్థానికులు కోరారు.

మజ్జిగ పంపిణీ ప్రారంభం



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న డీఎం, ఎస్సై

కల్లూరు: ఆర్టీసీ సత్తుపల్లి డిపో ఆధ్వర్యంలో మంగళవారం నుంచి 60 రోజుల పాటు ప్రయాణికులకు అందించే ఉచిత మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని కల్లూరు బస్టాండ్‌లో సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి, ఎస్సై షాకీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ... కల్లూరు బస్టాండ్‌లో రెండేళ్లుగా ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, సేఫ్టీ డ్రైవర్ రెడ్డి, ట్రాఫిక్ గైడ్ వెంకటేష్ పాల్గొన్నారు.

11న టీయూడబ్ల్యూజే సమావేశం

వైరా: వైరా నియోజకవర్గ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సమావేశం ఈ నెల 11న వైరాలో నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎక్కిరాల శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు, మేడ సంపత్, పులి కృష్ణార్జున రావు, గద్వాల రవీందర్, ఆదూరి ప్రేమ్, జి. విజయ్‌కుమార్, పాల్గొన్నారు.

అన్నదానం

మధిర: పట్టణంలోని వర్తక సంఘం శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వేముల సుధా గురునాథ్ గుప్తా, హర్షిత దంపతులు ప్రారంభించారు. కమిటీ సభ్యులు కపిలవాయి జగన్మోహన్ రావు, శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు పాల్గొన్నారు.

బోనకల్: మండలకేంద్రంలోని శాంతినిలయంలో సీపీఐ సీనియర్ నాయకుడు తూము ప్రకాశరావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మానసిక దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తూము రోషన్‌కుమార్, ఆకెన పవన్, యంగల గిరి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన

మధిరరూరల్: ఆశ కార్యకర్తలు నిరంతరం గృహ సందర్శన చేసి ప్రజలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాలని మాటూరుపేట వైద్యులు వీరబాబు సూచించారు. మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్లు శరత్ బాబు, భాస్కర్ రావు, సుభాషిణి, ప్రదీప్, కిరణ్ బాబు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనపై..

ముదిగొండ: అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా న్యూలక్ష్మీపురం పాఠశాలలో ప్లాస్టిక్ నిర్మూలన, బాలికల చదువు అనే అంశాలపై విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

శతాధిక వృద్ధురాలు మృతి

మధిరరూరల్: మండల పరిధిలోని సిద్ధినేనిగూడెం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు నాగళ్ల అనసూయమ్మ (107) మంగళవారం మృతి చెందింది ఆమెకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆమె మృతదేహాన్ని మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

పరామర్శ..

సత్తుపల్లిరూరల్: మండలంలోని రామానగరం గ్రామానికి చెందిన దండు చెన్నారావు ఇటీవల మృతి చెందగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, దొడ్డా శంకర్‌రావు, శీలపు రెడ్డి హరికృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు నాగబత్తిని చంటి, పిల్లి నాగేశ్వరరావు, సురేష్ పాల్గొన్నారు.

పన్ను వసూళ్లలో సత్ఫలితాలు

- ఫలించిన సత్తుపల్లి మున్సిపల్ యంత్రాంగం చర్యలు
- కలిసొచ్చిన 90 శాతం వడ్డీ మాఫీ



పన్ను వసూలు చేస్తున్న అధికారులు, సిబ్బంది (ఫైల్)



సత్తుపల్లి మున్సిపాల్టీ కార్యాలయం

సత్తుపల్లిటౌన్: ఆస్తి పన్ను వసూలులో సత్తుపల్లి మున్సిపాలిటీ జిల్లాలోని ముందంజలో నిలిచింది. 2023–24 సంవత్సరానికి 88.08 శాతం పన్నులు రాబట్టడంలో మున్సిపల్ యంత్రాంగం చేపట్టిన చర్యలు ఫలించాయి. 2022–23 సంవత్సరంలో 83 శాతం మాత్రమే పన్ను వసూలుకాగా 2023–24వ సంవత్సరంలో ఐదుశాతం అదనంగా పన్నులు సేకరించగలిగారు. అయితే గత ఆర్థిక సంవత్సరం రూ.4.72 కోట్ల ఆస్తిపన్ను లక్ష్యాన్ని సాధించడానికి నెలరోజుల ముందు నుంచి పన్నుల వసూళ్ల వేగాన్ని పెంచారు. మున్సిపల్ కమిషనర్ మందా రవిబాబు ప్రత్యేక చర్యలు చేపట్టారు. స్వయంగా మొండిబకాయిదారులను కలిసి పన్నులు చెల్లించేందుకు అవగాహన కల్పించడంతో భారీ మొండిబకాయిలు వసూలయ్యాయి. దీంతో పన్నులు రాబట్టడంలో సత్తుపల్లి మున్సిపాలిటీ ముందంజలో నిలిచింది. సత్తుపల్లి మున్సిపాలిటీ 88.08 శాతం, వైరా మున్సిపాలిటీ 55.07శాతం, మధిర మున్సిపాల్టీ 83.63 శాతం చొప్పులు పన్నులు వసూలయ్యాయి.

మున్సిపాలిటీ	డిమాండ్ (రూ.కోట్లు)	వసూలైన పన్నులు(రూ.కోట్లు)
సత్తుపల్లి	4.72	4.03
వైరా	3.07	1.69
మధిర	2.55	2.13

వడ్డీ మినహాయింపుతో స్వచ్ఛందంగా ముందుకు..

రాష్ట్ర ప్రభుత్వం ఆస్తిపన్నుపై 90 శాతం వడ్డీ మాఫీ ఇవ్వటంతో కొందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పన్నులు చెల్లించారు. మరికొందరు మొండిబకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేయటంతో పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను చెల్లించటంతో భారీ మొత్తంలో ఆస్తిపన్ను మున్సిపాల్టీకి దక్కింది. ప్రభుత్వం ఇచ్చిన 90 శాతం వడ్డీ మాఫీని ప్రజలు సద్వినియోగం చేసుకోవటం ద్వారా మున్సిపాల్టీలకు ఆదాయం సమకూరింది. దీంతో సత్తుపల్లిలో రూ.54.18 లక్షలు, వైరాలో రూ.10.02 లక్షలు, మధిరలో రూ.28 లక్షలు చొప్పున 90 శాతం వడ్డీ మాఫీ బకాయిలు చెల్లించారు. మున్సిపల్ యంత్రాంగం సెలవు రోజుల్లోనూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించటం టీమ్‌లుగా వెళ్లటంతో పన్నులు వసూలు చేయటంలో సఫలీకృతులయ్యారు.

ప్రత్యేక చర్యలతో..



విధుల్లోకి చేరినప్పటి నుంచి ఆస్తిపన్ను వసూలుపైనే దృష్టి పెట్టాం. రెవెన్యూ, బిల్‌కలెక్టర్లతో టీమ్‌లు ఏర్పాటు చేశాం. ప్రతిరోజు సిబ్బందికి టార్గెట్‌లు ఇచ్చాం. మొండి బకాయిల వసూలుకు స్వయంగా రంగంలోకి దిగి ప్రత్యేక చర్యలు చేపట్టాం.

– మందా రవిబాబు, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి

పాయపూర్ పెద్ద చెరువుకు హద్దులు..



సర్వే చేస్తున్న ఇరిగేషన్ సిబ్బంది

కల్లూరురూరల్: మండలంలోని పాయపూర్ పెద్ద చెరువులో అక్రమ పట్టాల విషయంపై, శిఖం ముంపు భూమిపై సర్వే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించడంతో జలవనరులశాఖ డీఈ రత్నాకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఎఫ్‌టీఎల్ సర్వే నిర్వహించి చెరువుకు హద్దులు నిర్ణయించారు. చెరువు అలుగును ప్రామాణికంగా తీసుకుని 51 ఎకరాల చెరువు లోతట్టుకు సంబంధించి సర్వే చేశారు. అక్రమ పట్టాలు పొందిన విషయమై ఇటీవల రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. రెవెన్యూశాఖ, జలవనరులశాఖలు చేపట్టిన సర్వేతో పాటు ముంపు ప్రాంతంలో పట్టాలు పొందిన వారి వివరాలతో కూడిన నివేదికను కలెక్టర్‌కు పంపనున్నట్లు అధికారులు తెలిపారు.

సర్వేపై రైతుల అసంతృప్తి..

పాయపూర్ పెద్ద చెరువు సర్వేను పాయపూర్ పెద్ద చెరువు మత్స్య సహకారం సంఘం అధ్యక్షులు కారుమంచి శ్రీను, మాజీ అధ్యక్షుడు కోట రాములు, రైతులు వ్యతిరేకించారు. చెరువుకు కొంత మేరకే సర్వే చేపట్టి అక్కడి వరకే హద్దులు నిర్ణయించారని, ఇంకా 20 ఎకరాలకు పైగా ముంపు భూమి ఉన్నట్టు తాము చూపించినప్పటికీ సర్వే సిబ్బంది పట్టించుకోలేదన్నారు. సమగ్ర సర్వే చేపట్టి ముంపు భూమి, శిఖం భూమి చెరువు పరివాహక ప్రాంత మొత్తాన్ని సర్వే చేసి హద్దులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

అలుగు ప్రామాణికంగా సర్వే..

పాయపూర్ పెద్ద చెరువుకు సంబంధించి అలుగును ప్రామాణికంగా తీసుకుని ఎఫ్‌టీఎల్ సర్వే చేపట్టాం. చెరువు లోతట్టు మునకనుసర్వే చేసి హద్దులు నిర్ణయించాం. 242 సర్వే నంబర్‌లో 51 ఎకరాలు లోతట్టు భూమి ఉంది. చెరువుకు సంబంధించి మొత్తం ఎంత భూమి ఉందో రెవెన్యూశాఖ నిర్ధారించాల్సి ఉంది. అక్రమ పట్టాల పాస్‌పుస్తకాలకు సంబంధించి తమ శాఖకు ఎలాంటి సంబంధం లేదు.

– డీఈ రత్నాకర్

దళితబంధు యూనిట్ల పరిశీలన

చింతకాని: మండల పరిధిలోని తిరుమలాపురం, నర్సింహాపురం గ్రామాల్లో దళితబంధు పథకంలో మంజూరైన యూనిట్లను ఎంపీడీఓ రామయ్య మంగళవారం పరిశీలించారు. దళితబంధు యూనిట్లను పరిశీలించాల్సిందిగా కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశించటంతో పాటు సాక్షిలో ప్రచురితమైన 'దారి తప్పిన దళితబంధు' కథనానికి అధికారులు స్పందించి యూనిట్ల పరిశీలనలో వేగం పెంచారు. ఈ మేరకు నర్సింహాపురంలో 105, తిరుమలాపురంలో 48 యూనిట్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి యూనిట్ల వినియోగంతో ఆర్థిక పరిస్థితి ఎంత మేరకు మెరుగుపడిందో అడిగి తెలుసుకున్నారు. దళితబంధు యూనిట్లను దుర్వినియోగం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళితబంధు పథకం మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు,పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



యూనిట్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రామయ్య

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

వైరా: ఈ నెల 4, 5 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బోడేపూడి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... విద్యారంగంలో మార్పులు పేరుతో మనువాదాన్ని రుద్దాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకించాలన్నారు. అనంతరం వైరా డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా పుప్పాల నాగరాజ్, కోట ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా వేమూరి అజయ్‌కుమార్, తంబళ్ల జశ్వంత్, సహాయ కార్యదర్శిగా కందుల సంతోష్, కమిటీ సభ్యులుగా చరణ్, గోపీచంద్, తిరపతిరావు, విజయ్‌కుమార్, మౌనిక, నాగజ్యోతి, నితిన్, హమీద్‌పాషా, గోపి ఎన్నుకున్నారు. ఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

వితరణల వెల్లువ

సత్తుపల్లి: పట్టణంలోని నేతాజీరోడ్ అంగన్‌వాడీ కేంద్రానికి స్థానిక సనాతన ఆయుర్వేద వైద్యురాలు, సుధాహెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ కొనకళ్ల సుధారాణి మంగళవారం చాపలను వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఉషా, ఆయా పాల్గొన్నారు.



సత్తుపల్లి: చాపలు అందజేస్తున్న డాక్టర్ కొనకళ్ల సుధారాణి

పాఠశాలకు మైక్‌సెట్..

వైరారూరల్: మండలంలోని ఖానాపురం ప్రాథమికోన్నత పాఠశాలకు డాక్టర్ శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకను పురస్కరించుకోని ఆయన ఆర్థిక సాయంతో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మైక్‌సెట్‌ను బహుకరించారు. లయన్స్‌క్లబ్ బాధ్యులు పెనుగొండ ఉపేంద్రరరావు, చింతలపూడి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం గంజిబోయిన రామకృష్ణ, ఉపాధ్యాయులు షేక్. జరీనా, రాము, భిక్షరావు తదితరులున్నారు.

పేద విద్యార్థులకు దుస్తులు..

వైరా మండలంలోని పాలడుగు, గొల్లెనపాడు గ్రామాల్లోని జీఎస్ఎస్ డేకేర్ సెంటర్లలోని విద్యార్థులకు మంగళవారం గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో దుస్తులను పంచాయతీ కార్యదర్శి గరికపాటి కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. చైల్డ్ కేర్ సెంటర్ల ఇన్‌చార్జ్‌లు మోదుగు వినోద్ కుమార్, గంజి రోజమ్మ, సంస్థ ప్రతినిధులు మురళీ, కృష్ణారెడ్డి, సుందరరావు, డేకేర్ సెంటర్ల టీచర్లు రాజేష్, ప్రశాంతి, ఆయా మణి తదితరులు పాల్గొన్నారు.



వైరారూరల్: విద్యార్థినులకు దుస్తుల పంపిణీ

భక్తి శ్రద్ధలతో సుదర్శన యజ్ఞం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలో శ్రీరామయణ సప్తాహం కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీమాన్ రామకృష్ణమాచార్య ఆధ్వర్యాన భక్తి శ్రద్ధలతో సుదర్శన యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ భూదేవి సహిత వేంకటేశ్వర కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీహెచ్ సీతారామానుజాచార్యులు, వేణుగోపాలాచార్యులు, జనార్ధనాచార్యులు, రామలక్ష్మణులు, బాల లీలాకృష్ణ, మందపాటి కేశవరెడ్డి, నాగారపు సుబ్బారావు, శంకర్‌రావు, చైతన్య, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు

సత్తుపల్లిరూరల్: స్థానిక గుడిపాడురోడ్‌లోని చైతన్య టెక్నో స్కూల్‌లో ఐఎస్‌టీయస్‌ఓ వారు నిర్వహించిన గణిత, సైన్స్, ఇంగ్లీష్, జీకె, అర్థమెటిక్ ఒలంపియాడ్‌లలో రాష్ట్రస్థాయిలో విద్యార్థులు 2వ, 4వ, 5వ ర్యాంకులు సాధించినట్టు ప్రిన్సిపాల్ వై.మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో సత్తుపల్లి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జె.యోగేశ్వర్‌సింగ్, కిష్టారం ఓసీ పీఓ ఎం.నర్సింహారావు, విద్యాభారతి, నవభారత్ విద్యాసంస్థల చైర్మన్ గాదె నర్సింహారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. డైరెక్టర్లు ఆర్.సుజాత, ఆర్.రాకేష్, ఎం.రవికుమార్, యేసుబాబు, ఉష, రాధ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



కమిషనర్ వేణుతో మాట్లాడుతున్న గ్రామస్తులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానికులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు బొంతు రాంబాబు మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ స్థలం పినపాక బ్రిడ్జి కింద నుండి పూర్తిగా ఎత్తి వేయాలని, రోడ్డు అక్రమణలు తొలగించాలన్నారు. సుంకర సుధాకర్, మల్లెంపాటి రామారావు, నరసింహారావు, సుధీర్, కృష్ణమూర్తి, కృష్ణ, రామయ్య, మోతి, మురళి, రామారావు, తిరపతిరావు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వాలని వినతి..

ఎర్రుపాలెం: ఆరు నెలలుగా పెండింగ్‌లోని వేతనాలను ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వరిస్తున్న శానిటేషన్ కార్మికులు మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డికి వినతిపత్రం అందచేశారు. గంతాల నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సిబ్బంది ఎస్ గోపాలరావు, రవీంద్రబాబు, సీహెచ్ రాంబాబు, నరేంద్ర, రామకృష్ణ పాల్గొన్నారు.

మరోమారు బీఆర్ఎస్ జెండా ఎగరాలి..

చింతకాని: ఖమ్మం లోక్‌సభ స్థానంలో బీఆర్ఎస్‌ను గెలిపించి మరోమారు గులాబీ జెండా ఎగిరేలా పార్టీ శ్రేణులు కృషిచేయాలని ఎంపీ, పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని ప్రొద్దుటూరులో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో మంగళవారం సమావేశమైన ఆయన మాట్లాడారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు. అలాగే, రైతు సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు తదితర పథకాలను అమలుచేయలేక పోతోందని తెలిపారు. ఈ విషయాలను ప్రజలకు వివరిస్తూ తన విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు పర్చగాని తిరుపతి కిషోర్‌తో పాటు గురిజాల హన్మంతరావు, పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వెంకట్రామయ్య, మంకెన రమేష్, నూతలపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి

- ఎమ్మెల్యే మట్టా రాగమయి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న పామాయిల్ రైతులు

సత్తుపల్లిటౌన్: పామాయిల్ రైతుల అభివృద్ధి కోసం వేంసూరు మండలం కల్లూరుగూడెంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కృషి చేస్తానని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను మండలం పామాయిల్ రైతులు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆధునిక పరిజ్ఞాన పరికరాలతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టడంతో కాలుష్యం నివారించవచ్చన్నారు. వేంసూరు మండలంలోని సుమారు 2 వేల మంది పామాయిల్ రైతుల సౌలభ్యం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా నియోజకవర్గంలోని పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిని కలిసి కమ్యూనిటీ హాల్, స్థలం కేటాయించాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, వెల్ది జగన్మోహన్‌రావు, దండు ఆదినారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, సోమిరెడ్డి, రాంబాబు, శ్రీను, ఫైజుద్దీన్, కేశవరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

కారేపల్లి: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, ఇప్పటికే ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.2కోట్లతో మండలంలో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందని, దశలవారీగా అభివృద్ధి చేసి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతానని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మంగళవారం కారేపల్లి మండలంలోని తవిసిబోడు, చీమలపాడు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సంతగుడి చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, జిల్లా నాయకులు బాణోతు రామ్మూర్తి, ఎస్సీసెల్ మండలాధ్యక్షులు మేదరి టోనీ వీరప్రతాప్, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, భీముడు, వినోద్, కడియాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు సమస్యలు తెలుపుతున్న గ్రామస్తులు

జీఓ ప్రకారం వేతనాలు చెల్లించాలి



మాట్లాడుతున్న రామాంజనేయులు

సత్తుపల్లిరూరల్/ కల్లూరు: ప్రభుత్వాస్పత్రిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, పేషంట్‌కేర్, సెక్యూరిటీ సిబ్బందికి జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం సత్తుపల్లి, కల్లూరు ఏరియా ఆస్పత్రులను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మీనారాయణతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఏ ఏరియా ఆస్పత్రిలో పని చేసే పారిశుధ్య కార్మికులకైనా రూ.15వేలు వేతనం ఇవ్వాలని అందులో పీఎఫ్, ఈఎస్ఐ కటింగ్ రూ.3 వేలు పోగా మిగిలిన రూ.12090లు జీతాన్ని చేతికి ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ కాంట్రాక్టర్ చేతివాటం చూపించి సత్తుపల్లిలో పని చేసే పారిశుధ్య కార్మికులకు రూ.10,500 ఇవ్వటం బాధాకరమన్నారు. జీతాలు కూడా ఆరు నెలల నుంచి కాంట్రాక్టర్ చెల్లించడం లేదని తేలిందన్నారు. అధికారులు తక్షణమే మేల్కొని వీరికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు రావాల్సిన జీతాన్ని కూడా వెంటనే మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూ రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు తడికమళ్ల యోబు, దామాల దయాకర్, వర్కర్లు యశోద, శ్రీనివాస్, రవి, కుమారి, మరియమ్మ, వెంకటరమణ, పద్మ, ఖాసీంబి, కృష్ణవేణి పాల్గొన్నారు.

ఇండియా కూటమిని గెలిపించాలి

తల్లాడ: ప్రజా స్వామ్య పరిరక్షణకు ఇండియా కూటమిని గెలిపించాలనీ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. పార్టీ స్థానిక కార్యాలయంలో మంగళవారం నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కల్గిస్తూ స్వతంత్ర సంస్థలైన ఈడీ సీబీఐలను తన జేబు సంస్థలుగా బీజేపీ ఉపయోగించుంకుంటుందన్నారు. నాయకులు మాదినేని రమేష్, తాతా భాస్కర్ రావు, అయినాల రామలింగేశ్వర్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి, కళ్యాణపు కృష్ణయ్య, షేక్ మస్తాన్, నన్నేసాహెబ్, రాజబోయిన సైదులు, చల్లా నాగేశ్వర్‌రావు, ఆదూరి జీవరత్నం, సత్తెనపల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు నాయకులు అన్నారు. పాపన్న గౌడ్ వర్థంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లి: పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడసంఘం నాయకులు



వైరా: నివాళులర్పిస్తున్న నాయకులు



వేంసూరులో..



ముదిగొండ: కమలాపురంలో..



పెనుబల్లిలో..